క్లుప్తంగా

డీసీసీబీ డైరెక్టర్‌గా కొమ్ము కరుణాసైదులు



డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న కరుణాసైదులు

మఠంపల్లి : ఉమ్మడి నల్గొండ డీసీసీబీ డైరెక్టర్‌గా మఠంపల్లికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము కరుణాసైదులు నియమితులయ్యారు. శనివారం ఆమె నల్గొండలో బాధ్యతలు స్వీకరించి, అనంతరం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం ఆమె ఎమ్మెల్యే సైదిరెడ్డిని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ వార్డు సభ్యుడు కె.సైదులు తదితరులు ఉన్నారు.

ఆడిట్ బృందం తనిఖీ

మోతె : మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో ఉపాధి హామి కూలీలు చేసిన పనులను శనివారం సోషల్ ఆడిట్ బృందం పరిశీలించారు. 2020 నుంచి 2023 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులు పరిశీలించి, కూలీల జాబ్ కార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ మహేష్, ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ మార్కెట్ యార్డు నిర్మాణానికి స్థలం పరిశీలన

మోతె : మండల పరిధిలోని మామిళ్లగూడెంలో సబ్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శనివారం అధికారులు, బీఆర్ఎస్ నాయకులు స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రకాష్‌రావు మాట్లాడుతూ రైతుల ధాన్యం నిల్వలు, క్రయ విక్రయాల కోసం మోతె మండలానికి ప్రభుత్వం సబ్ మార్కెట్ యార్డును మంజూరు చేసిందని, మార్కెట్ నిర్మాణం కోసం మామిళ్లగూడెంలో రైతు వేదిక పక్కన ప్రభుత్వ భూమి 4 ఎకరాలు అనుకూలంగా ఉందని, సర్వే చేయించి మార్కెట్ యార్డు నిర్మిస్తామన్నారు. ఎంపీడీఓ వెంకటాచారి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా మన్మథుడు



మునగాల : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మునగాల మండల అధ్యక్షుడిగా మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన కోట మన్మథుడు నియమితులయ్యారు. ఈమేరకు శనివారం బీఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ నియామకపత్రం అందచేసినట్లు మన్మథుడు తెలిపారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగలక్ష్మి

నడిగూడెం : మండల కేంద్రంలోని 4వ, 8వ వార్డుల్లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధుల కింద మంజూరైన రూ.4 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి ప్రారంభించారు. ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, వార్డు సభ్యురాలు ఎలుగూరి అస్మా, మాజీ ఉపసర్పంచ్ అనంతుల మహేష్‌గౌడ్, మేకల గంగరాజు, నాగరాజు, వెంకటనారాయణ, గోపిచంద్, మహీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ కన్వీనర్ల నియామకం



నియామకపత్రం అందజేస్తున్న పిచ్చయ్య

మఠంపల్లి : రానున్న ఎన్నికల్లో మండలంలో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీ సాధించేందుకు బూత్ స్థాయి నుంచి కృషి చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య కోరారు. శనివారం మండలంలోని మంచ్యాతండాలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలోఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నూతనంగా బూత్ కమిటీ కన్వీనర్లను నియమించి నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ భక్షానాయక్, రాముడు, సక్రియా, సక్రు, బాలు, హుస్సేన్, సైదా, జేతూ, రంగా, రవి, మచ్యా, నాన్‌క్యా, కాశో, బిచ్యా, బీల్యా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శనివారం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన మొగిలిచర్ల నాగరాజు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చలిగంటి మురళి, పల్లపు శ్రీనివాస్, కందుకూరి రఘు, గోపిరెడ్డి, లింగారెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు విజయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

పాలకవీడు : అభివృద్ధి, ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ఎజెండా అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండలంలో సుమారు నాలుగు కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తన అనుచరులతో కలిసి జాన్‌పహాడ్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాన్‌పహాడ్ దర్గా వద్ద స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ రూ.50 లక్షలతో చేపట్టిన మౌలిక వసతుల పనులను ప్రారంభించారు. జాన్‌పహాడ్‌లో ఈద్గా ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం రూ.16 లక్షలతో నిర్మించిన రావిపహాడ్ గ్రామపంచాయతీ నూతన భవనాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన దేవ్ళతండా గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అలాగే రూ.1.50 కోట్లతో గుండ్లపహాడ్‌- గుండెబోయినగూడెం వరకు బీటీ రోడ్డు, రూ.1.50 కోట్లతో మూసీఒడ్డు సింగారం- రోళ్లవారిగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకోవడం కాంగ్రెస్ ఎజెండా అయితే అభివృద్ధిని పరుగులు పెట్టించడం బీఆర్ఎస్ నైజం అనిఅన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు మలిమంటి దుర్గారావు, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

హుజూర్‌నగర్‌రూరల్ : సబ్బండ వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలో లింగగిరిలో రూ.2 కోట్ల 7 లక్షలతో ఇటీవల నిర్మించిన బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ఈద్గాలో ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అంజిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, రమేష్, మునీర్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరిలో బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

గరిడేపల్లి : మండల పరిధిలోని గారకుంటతండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సైదిరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ బాబునాయక్, ఎంపీఓ మౌలానా, పీఆర్ ఏఈ ప్రదీప్, సైదా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణానాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నేరేడుచర్ల : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రోళ్లవారిగూడెంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌బాబు, సర్పంచ్ హుస్సేన్, నాయకులు ఉన్నారు.



హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే సైదిరెడ్డి పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాలతో లబ్ధిదారులు

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, శ్రీహరి, సుధీర్, వెంకటరత్నం, కిషోర్, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండలం కుతుబ్‌షాపురంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శనివారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే సైదిరెడ్డి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ ప్రమీల, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి, అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి ఓటు వేసి ఆదరించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. శనివారం మండలంలోని నారాయణపురం, సీత్లాతండా, దూదియాతండా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్నందున ఓట్ల కోసం చాలా మంది వస్తారని మీరే ఆలోచన చేసి అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. అనంతరం క్రీడా సామగ్రి కిట్లు పంపిణీ చేశారు. అలాగే నారాయణపురంలో బుద్ధవనం పార్క్‌ను, బస్టాండ్ సెంటర్‌లో కళా వేదికను, సీత్లాతండాలో మన ఊరు- మన బడి పథకం కింద నిర్మించిన తరగతి గదిని, దూదియాతండాలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఈదయ్య, సర్పంచ్‌లు నందలాల్, తమ్మనబోయిన శంకర్ ధీరావత్ మంగమ్మ సైదులు, ఎంపీటీసీ జాణోతు కృష్ణ చైతన్య, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బేతవోలులో ఇళ్ల పట్టాలు పంపిణీ

మండలంలోని బేతవోలులో నిరుపేదలు 12 మందికి ప్రభుత్వం నుంచి మంజూరైన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, ఉపసర్పంచ్ బిట్టు అంతయ్య, ఎంపీటీసీ వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదాబాబు, ప్రజాప్రతినిధులు, మాజీప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు : దూదియాతండాలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : తొగర్రాయి సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

కోదాడరూరల్ : రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తొగర్రాయి సబ్‌స్టేషన్‌లో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ 8ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో సబ్‌స్టేషన్ పరిధిలోని నాలుగు గ్రామాల రైతులు, ప్రజలకు లోఓల్టేజీ సమస్య తీరనుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్‌లు దొంగల లక్ష్మీనారాయణ, పాట్బా శ్రీవిజయకిరణ్, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు, డీఈ వెంకటకృష్ణ, ఏడీఈ వెంకన్న, ఏఈ శ్రీనివారావు పాల్గొన్నారు.

గ్రామసభల్లోనే దళితబంధు లబ్ధిదారుల ఎంపిక : ఎమ్మెల్యే

కోదాడ : దళితబంధు, గృహలక్ష్మి పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి గ్రామసభల ద్వారానే పారదర్శకంగా జరుగుతుందని, పథకాల యూనిట్లను పంచడం ఉండదని, దళారులు చెప్పే మాటలను నమ్మవద్దని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక యూనిట్‌ను 10 మందికి పంచడం కుదరదని, అలా చెప్పే వాళ్ల మాటలు నమ్మవద్దని అన్నారు. దళితబంధు పథకం కింద నగదు ఇవ్వరని కేవలం యూనిట్లు మాత్రమే ఇస్తారని, డబ్బులు పంచుకోవడం ఎట్టి పరిస్థితుల్లో సాధ్యపడదని తెలిపారు. ఒక గ్రామానికి 10 యూనిట్లు మంజూరైతే వాటన్నింటిని కలిపి ఒక పెద్ద యూనిట్‌గా మార్చి చిన్నపాటి పరిశ్రమను ఏర్పాటు చేసి దానిలో అందరిని భాగస్వాములను చేసే విధంగా అధికారులు చూసుకుంటారని చెప్పారు. దళితబంధు, గృహలక్ష్మి పథకాలు నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ విడతల వారిగా ఎంపిక చేస్తామని అన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సమస్యల పరిష్కారం

- మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నడిగూడెం : కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంతో పాటు, చాకిరాల, శ్రీరంగాపురం, తెల్లబల్లి, రామాపురం, రత్నవరం, ఈకే పేట, తదితర గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలోఆమె మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే బతుకులు మారతాయని అనుకున్న రాష్ట్ర ప్రజలకు నిరాశే మిగిలిందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కోదాడ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, వంటిపులి వెంకటేష్, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గణపవరంలో 7, 9, 12వ వార్డుల్లో ఎంపీ నిధులు రూ.8 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు సింగారెడ్డి హిమబిందు, సుమన్‌రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, ఇర్ల నారపరెడ్డి, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వజీర్, మౌలానా, జానీ, బీకాస్, కాసాని సత్యం, చిన్న కోటయ్య, నాగప్రసాద్, సత్యం, దుర్గయ్య, సైదులు తదితరులు ఉన్నారు.



గణపవరంలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం



కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

మునగాల : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో ఉద్యోగాల కోసం కష్టపడి చదివి కానిస్టేబల్ ఉద్యోగాలు సాధించిన జె.మహేష్, కె.గోపి, ఎ.సతీష్, డి.సాయికృష్ణ, జి.సతీష్, జి.వీరబాబు, ఎం.సాయిగోపిలను గ్రంథాలయంలో శనివారం గ్రామపెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నల్లపాటి నాగేశ్వరరావు యువకులను అభినందించారు. సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఉపసర్పంచ్ ఎల్.వెంకయ్య, గ్రంథాలయాధికారిణి దేవబత్తిని లలితాదేవి, రీడర్స్ ఫోరం అధ్యక్షుడు గండు అంజయ్య, వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ వి.వెంకటగురుమూర్తి, కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకర్, రిటైర్డ్ హెచ్‌ఎం రవి, గ్రామపెద్దలు యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రభాకర్, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



నడిగూడెం : తెల్లబల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. శుక్రవారం మండలంలోని తెల్లబల్లి, రత్నవరం, చాకిరాల గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అలాగే నడిగూడెంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, సర్పంచ్‌లు పగడాల పద్మ, యాతాకుల వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మాధవరంలో..

మునగాల : మండలంలోని మాధవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆరె.జానకమ్మ, పంచాయతీ కార్యదర్శి, గ్రామపెద్దలు ఎలక కవిత, ఆరె.రామకృష్ణారెడ్డి, నంద్యాల శ్యాంసుందర్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

మహిళల ఆత్మగౌరవానికి బతుకమ్మ చీరలు

మఠంపల్లి : సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో ఉండేందుకే ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండా నాయక్ అన్నారు. శనివారం ఆమె మండలంలోని కాల్వపల్లితండా, అల్లీపురం, పెదవీడు, మట్టపల్లి, చెన్నాయిపాలెం, బీమ్లాతండా, మంచ్యాతండా, వరదాపురం, బక్కమంతులగూడెం, తదితర గ్రామాలలో బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీ కొండానాయక్, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ అంజనేయులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

నడిగూడెం : అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులతో కలిసి పరిష్కరించాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. పలు ప్రధాన శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో పలు సమస్యలు చర్చకు రాలేదు. దీంతో సభ మొక్కుబడిగానే జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ యం.యద్రయ్య, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టుదలతో ఏదైనా సాధించొచ్చు



కానిస్టేబుల్‌గా ఎంపికైన యువకులను సన్మానిస్తున్న ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వీరయ్య

హుజూర్‌నగర్‌రూరల్ : కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గువ్వల వీరయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బూరుగడ్డలో ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 11 విద్యార్థులను రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ మాడుగుల పరుశురాంతో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి



బైపాస్ రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రైతులు

హుజూర్‌నగర్ : బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని పీఏసీఎస్ డైరెక్టర్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, రైతు సంఘం నాయకుడు పులిచింతల అంజిరెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్‌లోని బైపాస్ రోడ్డులో రైతులతో కలిసి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ ప్రక్రియ రైతుల ఆశలపై నీళ్లు చల్లిందని అన్నారు. ఈ ఐదు ఏళ్లలో రైతులు తీసుకున్న రుణం కాస్త వడ్డీ, అపరాధ వడ్డీతో కలిపి తడిసి మోపెడు అయిందని అన్నారు. రుణమాఫీని 2019 లోనే అమలుచేస్తే రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు జరిగేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు కుసుమ రామకృష్ణారెడ్డి, దేవరం వీరారెడ్డి, చిట్యాల వంశీచందర్‌రెడ్డి, దేవరం అన్వేష్‌రెడ్డి, దేవరం వీరారెడ్డి, చెన్నాగాని సత్యం, మునగ శ్రీనివాస్, ఉపేంద్ర, వెంకటి, శివాజీ, కిషోర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

హుజూర్‌నగర్ : మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం పట్టణంలోని ఎంఆర్‌సీ భవనం నుంచి కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. వారికి పలువురు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు సూరమ్మ, లక్ష్మి, సత్యవతి, మంగమ్మ, పద్మ, విజయలక్ష్మి, వెంకటమ్మ, నాగమణి, సరిత, సామ్రాజ్యం, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

10వ రోజుకు చేరిన సమ్మె

మఠంపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 10 వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్ఐ సుజిత్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రన్‌మియా, నాయకులు పాడిశెట్టి రాము, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శాంతాకుమారి, ధనమ్మ, లచ్చీరాం, గోవిందమ్మ, సాలమ్మ, సత్యవతి, పద్మ, లక్ష్మి, భద్రమ్మ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.



మునగాల : డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

డీఈఓకు వినతి

మునగాల : గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని శనివారం మునగాలకు వచ్చిన జిలా విద్యాధికారి ఆశోక్‌ను మధ్యాహ్న భోజన కార్మికులు కోరారు. ఈమేరకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం, కార్మికులు నాగమ్మ, జి.సైదమ్మ, లింగమ్మ, సుభద్ర, సువార్త, లక్ష్మి, భద్రమ్మ, సరసమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు అర్హులందరికీ వర్తింపజేయాలని రాస్తారోకో

మేళ్లచెరువు : దళితబంధు పథకాన్ని అర్హులందరికీ వర్తింజేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందరవి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు దళితులు మాట్లాడుతూ దళితబంధును బీఆర్ఎస్ నాయకులు వారి కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని, దీంతో పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ మెండం నాగమణి, రమణ, మహేష్, సంజీవ, మార్తమ్మ, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాటయోధుడు మేదరమెట్ల సీతారామయ్య

గరిడేపల్లి : కమ్యూనిస్టు ఉద్యమంలో అలుపెరగని పోరాటయోధుడు మేదరమెట్ల సీతారామయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని వెల్దండ గ్రామంలో సీతారామయ్య 26వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పతాకాన్ని సీతారామయ్య సతీమణి అనసూయమ్మ ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకోబ్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సీతారామయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాష్, పల్లె వెంకట్‌రెడ్డి, వట్టెపు సైదులు, ముత్యాలు, బ్రహ్మం, ములకలపల్లి రాములు, బంగారయ్య, యానాల సోమయ్య, సుశీల, భిక్షమయ్య, మట్టయ్య, అర్జున్, సైదులు, బ్రహ్మం, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'అధికార పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు'

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన కార్యకర్తలను మాత్రమే గృహలక్ష్మి, దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పథకాలకు ఎంపిక చేయడం సరైంది కాదన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులు నూకల లక్ష్మీనర్సమ్మ, చింతకుంట్ల వీరయ్య, ఖాసీం, భిక్షం, వెంకటరెడ్డి, వెంకటయ్య, నర్సింహచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా కొణతం సత్యనారాయణరెడ్డి



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నేరేడుచర్ల : బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడిగా కొణతం సత్యనారాయణరెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు శనివారం నేరేడుచర్లలో ఎమ్మెల్యే సైదిరెడ్డి అతనికి నియామకపత్రం అందజేశారు. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డిని స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, ఎన్నికల పట్టణ ఇన్‌చార్జ్ మన్సూర్ అలీ, కౌన్సిలర్లు మత్స్య సొసైటీ చైర్మన్ వీరయ్య, గ్రంథాలయ చైర్మన్ మార్కెండేయ, సైదులు ఉన్నారు.

అనర్హుల ఎంపిక సబబు కాదు

మునగాల : ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకుండా గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుర్రి శ్రీరాములు కోరారు. శనివారం మండలంలోని నారాయణగూడెంలో నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు తమ పార్టీ కార్యకర్తలను పథకాలకు ఎంపిక చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో అనేక మంది అర్హులైన నిరుపేదలు ఉండగా అనర్హులను ఎంపిక చేయడం సబబు కాదన్నారు. అధికారులు లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు డి.స్టాలిన్ రెడ్డి, జ్యోతి, గోపిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామశాఖ కార్యదర్శులు మల్లారెడ్డి, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహిళా పోలీసుల సంఖ్య పెంచాలి

నేరేడుచర్ల : పాలకవీడు, నేరేడుచర్ల మండలాల్లో మహిళా పోలీసుల సంఖ్యను పెంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్లల్లో మహిళా పోలీసుల సంఖ్య తక్కువగా ఉండటంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాస్తారోకోలు, ధర్నాలు జరుగుతున్న సమయంలో మహిళలను పురుషులు అరెస్ట్ చేయడం, వాహనాల్లో ఎక్కించడం ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. నేరేడుచర్లలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కొనసాగుతున్న ఆశా వర్కర్ల సమ్మె

మునగాల : ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సొంపంగు జానయ్య డిమాండ్ చేశారు. శని వారం ఆయన మండలం కేంద్రంలో ఆశావర్కర్లు చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు ఆరె.రామకృష్ణారెడ్డి, ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు ఏకలక్ష్మి, కూరాకుల అనిత, ఎస్.వాణి, వై.లక్ష్మి, కె.మార్తమ్మ, బి.నాగలక్ష్మి, ఎం.లక్ష్మి, గోవిందమ్మ పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలి

హుజూర్‌నగర్‌రూరల్ : సాగర్ ఎడమ కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటితో చెరువులు, కుంటలను నింపాలని సర్పంచ్ శాసనాల నాగసైదయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని గోపాలపురంలో రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు, బావుల కింద పొట్ట దశలో ఉన్న వరి పొలాలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని చెరువులు, కుంటలు నింపితే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ గురవయ్యగౌడ్, వెంకటేశ్వరావు, రైతులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

ఆలయ చైర్మన్ అమర్‌గౌడ్‌కు సన్మానం

హుజూర్‌నగర్ : శ్రీ పార్వతీ భీమలింగేశ్వర ఆలయం చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్‌ను శనివారం హుజూర్‌నగర్ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, గౌడ యువజన సంఘం సభ్యులు సాయిరాం, రాజా రమేష్, హుస్సేన్, నర్సింహరావు, గోవిందు, ఉపేందర్, కృష్ణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కారం

హుజూర్‌నగర్ : మొదటి ప్రయత్నంలోనే సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన పట్టణానికి చెందిన విజయలక్ష్మిని జనచైతన్య ట్రస్ట్ సభ్యులు శనివారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు వంశీ, శివశంకర్, రమేష్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల విద్యార్హత డిగ్రీగా నిర్ణయించాలి

మునగాల : రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులకు కనీస విద్యార్హత డిగ్రీగా నిర్ణయించాలని మునగాలకు చెందిన ప్రముఖ న్యాయవాది మిర్యాల మంగయ్యగౌడ్ శనివారం రాష్ట్రపతి, ప్రధానమంత్రికి మెయిల్ ద్వారా కోరారు. పోటీలో ఉండే అభ్యర్థులు కనీస చట్టాలపై అవగాహన కలిగి ఉండి, అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో ప్రశ్నోత్తర కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేలా ఉండాలని, మంచి చట్టాల తయారీలో భాగస్వాములు కావాలని అన్నారు. దీనిని వెంటనే అమలుపర్చేందుకు రాష్ట్రపతి ద్వారా ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరినట్లు ఆయన తెలిపారు.